క్లుప్తంగా

నేడు బైక్ ర్యాలీ

స్టేషన్ మహబూబ్‌నగర్: ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా సంయోజక్ అనిల్‌గౌడ్, వీహెచ్‌పీ నగర కార్యదర్శి గురురాజ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం 4గంటలకు బండమీదిపల్లి చౌరస్తా వద్ద ఉన్న భవానీమాత, శివాజీ విగ్రహాలకు పూజలు, ధ్వజారోహణం నిర్వహించి బైక్ ర్యాలీ ప్రారంభమై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, అశోక్‌టాకీస్ చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తా, న్యూటౌన్ నుంచి శెట్టి కాంప్లెక్స్ వద్ద ఉన్న శివాజీ విగ్రహం వరకు చేరుకుంటుందన్నారు. ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్‌టీపీ సభ్యుల నియామకం

భూత్పూర్: వైఎస్సార్‌టీపీ జిల్లా కమిటీ సభ్యుల నియామకం నూతనంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు సరోజ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ అధినేత్రి షర్మిల ఆదేశానుసారంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా మెల్లర జహంగీర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎండీ వాజిద్, జిల్లా కార్యదర్శిగా చిల్లా రఘురెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శశికుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా కాట్రావత్ ఆనంద్ నాయక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా యాదయ్యలను నియమించినట్లు తెలిపారు.

మునిరంగస్వామి హుండీ లెక్కింపు



భూత్పూర్: స్థానిక మునిరంగస్వామి హుండీని శనివారం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు లెక్కించగా, రూ.56,358ల ఆదాయం వచ్చింది. పట్టణంలోని మునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. కార్యక్రమంలో చైర్మన్ బస్వరాజ్ గౌడ్, నాయకులు నారాయణ గౌడ్, నర్సింహులు, రాములు, ఎల్లప్ప, ప్రేమ్‌కుమార్, యాదయ్య, సురేష్‌గౌడ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

రామకృష్ణ పరమహంస జయంతి



జడ్చర్ల టౌన్: పట్టణంలోని అనురాగిణి అరక్షిత నిలయంలో శనివారం రామకృష్ణ పరమహంస జయంతి పురస్కరించుకుని శనివారం సంస్కార భారతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి రామకృష్ణ పరమహంస గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు యోగా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యులు జగ్‌పాల్‌రెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షబే మేరాజ్



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి తెల్లవారుఝామున వరకు షబే మేరాజ్ వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి ఆయా మసీదుల్లో నమాజ్ చేశారు. నమాజు అనంతరం మసీదుల్లో మతపెద్దలు ధార్మిక సందేశాలు ఇచ్చారు. అల్లా చివరి దూత మహ్మద్ ప్రవక్త (స.అస) సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ధనవంతులు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించుకోవాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలి

మరికల్: రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న అన్నారు. విలేకరులతో శనివారం మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రుణమాఫీ చేయడంలో విఫలమవుతుందన్నారు. ప్రకటనలకే పరిమితమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు లేక ఇంట్లోనే పత్తి నిల్వ చేసుకొంటున్నారన్నారు. ఇప్పటికైనా కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. నాయకులు కృష్ణయ్య, రామకృష్ణ, సూర్యమోహన్, హరీష్, మొగులప్ప, చెన్నారెడ్డి, శేఖర్, అంజనేయులు పాల్గొన్నారు.

హరహర మహాదేవ శంభోశంకర



బ్రహ్మకుమారీస్ కేంద్రంలో పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



పెద్ద శివాలయంలో బారులు తీరిన భక్తులు



భూత్పూర్‌లోని రామలింగేశ్వరదేవాలయంలో..



బాదేపల్లి త్రిలింగేశ్వరాలయంలో అభిషేకాలు చేస్తున్న భక్తులు



గండేడ్ మండలంలో కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



రాజాపూర్ మండలం రాయపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



దేవరకద్రలో ఘనంగా శివపార్వతుల కల్యాణం



కోయిల్‌కొండ శివాలయంలో..



శివాలయంలో శివునికి అభిషేకం చేస్తున్న కుటుంబ సభ్యులు



నవాబుపేట శివాలయంలో క్యూ..



ప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తులు



చిన్నచింతకుంట మండలం చిన్నవడ్డేమాన్‌లో..

స్టేషన్ మహబూబ్‌నగర్: హరహర మహాదేవ శంభో శంకర అంటూ శైవక్షేత్రాలు హోరెత్తాయి. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు సాయంత్రం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా చేపట్టారు.

వీరన్నపేటలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం (పెద్ద శివాలయం)లో సుప్రభాత సేవ అనంతరం భక్తులు దర్శనం చేసుకున్నారు. రాజ్‌వీర్ ఇండస్ట్రీస్(కాటన్‌మిల్లు) ప్రాంగణంలోని శ్రీకామాక్షీఏకామ్రేశ్వర ఆలయంలో నిత్యపూజలతో పాటు రుద్రాభిషేకాలు నిర్వహించారు. అలాగే పలు శివాలయాల్లో వేడుకలు నిర్వహించారు. మెట్టుగడ్డలోని బ్రహ్మకుమారీస్ నూతన కేంద్రంలో శివరాత్రి, శివజయంతి వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. వీరన్నపేటలోని పెద్ద శివాలయం, న్యూగంజ్ నీలకంఠ మల్లికార్జునస్వామి ఆలయం, శ్రీషిరిడీ సాయి మందిరం, శ్రీమాతా రాజరాజేశ్వరి మందిరాల్లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవాబుపేట: మండలంలోని ప్రముఖ శివాలయాలు జనసందోహంగా మారాయి. మండల కేంద్రంలోని పెద్ద శివాలయం, మరికల్‌లోని కోటచింతల బసవేశ్వరాలయం, ఇప్పటూర్ శివాంజనేయ ఆలయం, లోకిరేవు వీరభద్రాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

బాలానగర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

భూత్పూర్: మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శివాలయాలు భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగాయి. భూత్పూర్ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు అర్చన, శివుడికి అభిషేకం నిర్వహించారు.

మిడ్జిల్: మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి, వస్పుల, వాడ్యాల, బోయిన్‌పల్లి, కొత్తూర్ గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఆలయాలు శివనామస్మరణతో మారుమ్రోగింది. అతి పురాతనమైన శివాలయంలో అభిషేకాలు నిర్వహించారు. గుడిబావి శివాలయం వద్ద శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని శివాలయాలలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపవాసదీక్ష చేపట్టి తమ భక్తిని చాటుకున్నారు.

మహమ్మదాబాద్: మండలంలోని ఆయా గ్రామాల ఆలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. మహాశివునికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

రాజాపూర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని తిర్మలాపూర్, రాయపల్లి, మల్లేపల్లి, ఈద్గాన్‌పల్లి, తదితర గ్రామాల శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మార్మోగిన శివనామస్మరణ...

గండేడ్: మండలంలోని వెన్నాచేడ్, కొంరెడ్డిపల్లి, సల్కర్‌పేట్, పగిడ్యాల్ , గండేడ్, పెద్దవార్వాల్, బల్సూర్‌గొండ, రుసంపల్లి తదితర గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే ఆలయాల్లో ప్రత్యేకంగా శివుడికి రుద్రాభిషేకం చేశారు. అంతర్‌గంగ లింగేశ్వర స్వామి ఆలయం వద్ద జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

చిన్నచింతకుంట: మండలంలోని వివిధ గ్రామాల్లో మహా శివరాత్రి వేడుకలను శనివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నవడ్డేమాన్ సమీపంలో వెలిసిన రామలింగేశ్వర స్వామి, చిన్నచింతరుంట, తిర్మలాపూర్, అప్పంపల్లి, పర్దీపూర్ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.



జిల్లా కేంద్రంలో పూజలు చేస్తున్న భక్తులు



గుడిగంటను చిన్నారితో మోగిస్తున్న తల్లిదండ్రులు



పండ్లు పంపిణీ చేస్తున్న సాంబశివాలయం ఆలయ కమిటీ సభ్యులు




ఏనుగొండ సాంబశివాలయంలో టెంకాయలు కొడుతున్న భక్తులు

కందూర్‌లో భక్తుల రద్దీ



కందూర్‌లో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

అడ్డాకుల: మహా శివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని కందూర్ సమీపంలో స్వయంభూగా వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. జిల్లా నలుమూలల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. శివమాల ధరించిన భక్తులు ఆలయంలో పూజలు చేశారు. మూసాపేట మండలం పోల్కంపల్లి శివారులో ఉన్న చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయం వద్ద భక్తుల రద్దీ ఏర్పడింది. గ్రామంలోని వీరభద్రస్వామి దేవాలయం నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా రామలింగేశ్వరస్వామి ఆలయానికి తీసుకెళ్లారు.



స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



కందూర్‌లో కల్యాణం జరిపిస్తున్న విశ్వబ్రాహ్మణులు

అడ్డాకుల: మండలంలోని కందూర్‌లో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద శనివారం కల్యాణం నిర్వహించారు. స్వామివారి కల్యాణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విశ్వబ్రాహ్మణులు ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబలకు కల్యాణం జరిపించారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భాస్కరాచారి, భిక్షపతి, ఆచారి, శ్రీనివాసాచారి, ఎల్లారెడ్డి, శ్రీశైలంచారి తదితరులు ఉన్నారు.

మీనాంబరం పరుశవేదీశ్వర ఆలయంలో పూజలు

జడ్చర్ల టౌన్: మీనాంబరం పరుశవేదీశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బాదేపల్లి భాగ్యేశ్వరాలయంలో శివరాత్రి పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. చలమేశ్వర ఆలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి, సాయినగర్ సకలదేవతల ఆలయం, శివగిరిక్షేత్రంతోపాటు అన్ని శివాలయాల్లోనూ భక్తులు అభిషేకాలు చేసి ఉపవాసదీక్షలు విరమించారు.



మీనాంబరం పరుశవేదీశ్వరుడికి అభిషేకాలు చేస్తున్న భక్తులు



ఆలయంలో క్యూలో నిల్చున్న భక్తులు

దీక్షాపరులకు పండ్లు పంపిణీ



జిల్లా కేంద్రంలో పండ్లు పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

స్టేషన్ మహబూబ్‌నగర్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రం రైల్వేస్టేషన్ సమీపంలోని శివాలయంలో వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఉపవాసదీక్ష భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షుడు విఠ్యాల రామేశ్వర్ మాట్లాడుతూ ఆలయంలో గత పదేళ్ల నుంచి ప్రతి ఏడాది మహాశివరాత్రి సందర్భంగా పండ్లు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, వినోద్, కోశాధికారి రాంచంద్రయ్య, వనితాక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, రాధిక, కోశాధికారి లావణ్య, వాసవీక్లబ్ సభ్యులు సుంకు రాము, ప్రవీణ్, రమణ, లక్ష్మీనారాయణ, సునీత, కవిత, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం..

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మతసామరస్యం వెల్లివిరిసింది. పాతపాలమూరుకు చెందిన మైనార్టీ నాయకుడు అజీం ఆధ్వర్యంలో శివశక్తినగర్‌లోని శివాలయంలో ఉపవాసదీక్ష చేపట్టిన హైందవ సోదరులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్, పూజారి కన్నయ్య, బాలస్వామి, వెంకటయ్య, చెన్నయ్యఇమ్రానుల్ హక్, ఆమేర్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్ర వాసవీమాత ఆలయం వద్ద..

అన్నదానం..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: శివరాత్రి సందర్భంగా ఎన్‌సీసీ అధికారులు జిల్లా కేంద్రంలోని వారి రెసిడెన్సీలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కమాండింగ్ అధికారి జీబీఎంకే రావు, సుబేదార్ మేజర్ జర్నేల్‌సింగ్, రాకేష్‌సింగ్, అమన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో ఉన్న స్పటిక లింగేశ్వర ఆలయం వద్ద శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.